తాజా ఇంటర్న్‌షిప్‌లు

వర్క్ ఫ్రమ్ హోమ్

లింక్ బిల్డింగ్
సంస్థ: టెక్‌ఫోర్స్ సర్వీసెస్ **నైపుణ్యాలు:** ఎస్‌ఈఓ **స్టైపెండ్:** నెలకు రూ.3,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/a4f385

సోషల్ మీడియా మార్కెటింగ్
సంస్థ: ఇండికా ఏఐ
నైపుణ్యాలు: కంటెంట్ రైటింగ్, క్రియేటివ్ రైటింగ్, కంటెంట్, డిజిటల్, లింక్డ్‌ఇన్ మార్కెటింగ్, ఇంగ్లిష్ రాయడం
స్టైపెండ్: నెలకు రూ.7,000-10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/ffac38

టీమ్ లీడ్ (సేల్స్)
సంస్థ: శిక్షాగురూస్
నైపుణ్యాలు: క్లయింట్ రిలేషన్‌షిప్, ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, నెగోషియేషన్ అండ్ ప్రాబ్లమ్-సాల్వింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, రిక్రూట్‌మెంట్, సేల్స్, సేల్స్ పిచ్
స్టైపెండ్: నెలకు రూ.7,500
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/d14c4e

క్వాలిటీ అనలిస్ట్
సంస్థ: క్లౌడ్‌బర్డ్ డిజిటల్
నైపుణ్యాలు: బయాలజీ, బిజినెస్ రిసెర్చ్, కెమిస్ట్రీ, ఇంగ్లిష్ మాట్లాడటం, మేథమెటిక్స్, ఫిజిక్స్ **స్టైపెండ్:** నెలకు రూ.2,500
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/643471

మోషన్ గ్రాఫిక్స్
సంస్థ: డిజిటల్ ఇష్యూమ్
నైపుణ్యాలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఫ్లాష్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, యానిమేషన్, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్
స్టైపెండ్: నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/c7b48d

డిజిటల్ మార్కెటింగ్
సంస్థ: ఏఎస్‌ఓవిన్ **నైపుణ్యాలు:** డిజిటల్ మార్కెటింగ్ **స్టైపెండ్:** నెలకు రూ.2,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/dbbec3

మార్కెటింగ్
సంస్థ: ముస్కురాత్ ఫౌండేషన్
నైపుణ్యాలు: కంటెంట్ మార్కెటింగ్, ఇంగ్లిష్, హిందీ మాట్లాడటం, మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింగ్, ఎంఎస్-వర్డ్, ప్రైయారిటైజేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, సేల్స్, టైమ్ మేనేజ్‌మెంట్
స్టైపెండ్: నెలకు రూ.5,000-10,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/a8af69

ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్
సంస్థ: ఎస్ఎస్ట్రుయెన్స్ ఇన్నోవేషన్స్
నైపుణ్యాలు: మీన్/ మెర్న్ స్టాక్, నెక్స్ట్.జేఎస్, నోడ్.జేఎస్, రియాక్ట్, టెయిల్‌విండ్, సీఎస్ఎస్, యూఐ అండ్ యూఎక్స్ డిజైన్
స్టైపెండ్: నెలకు రూ.1,500-2,500
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/4e41ee

కాపీరైటింగ్
సంస్థ: గ్రీట్‌గుడ్ **నైపుణ్యాలు:** కాపీరైటింగ్, క్రియేటివ్ రైటింగ్, కంటెంట్ డిజిటల్, ఇన్‌స్టాగ్రామ్, సోషల్ మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/bd6a25

గ్రాఫిక్ డిజైన్/ వీడియో ఎడిటింగ్
సంస్థ: వాట్ఏపోర్ట్రెయిట్.కామ్
నైపుణ్యాలు: అడోబ్ ఫొటోషాప్, వీడియో ఎడిటింగ్ **స్టైపెండ్:** నెలకు రూ.6,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/43ae71

ర్యాంక్ మీ వన్‌లో...

1. ఫైనాన్స్
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఫైనాన్షియల్ మోడలింగ్, ఎంఎస్-ఎక్సెల్, టైమ్ మేనేజ్‌మెంట్ **స్టైపెండ్:** నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/32f97c

2. ఈక్విటీ అనలిటిక్స్
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, మార్కెట్ అనలిటిక్స్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ఎంఎస్-వర్డ్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్, స్టాక్ ట్రేడింగ్ **స్టైపెండ్:** నెలకు రూ.5,000-7,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/cabf61

3. ఫైనాన్స్ అనలిస్ట్
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఫైనాన్షియల్ లిటరసీ, ఫైనాన్షియల్ మోడలింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-వర్డ్, రిసెర్చ్ అండ్ అనలిటిక్స్, స్టాక్ ట్రేడింగ్
స్టైపెండ్: ఏకమొత్తం రూ. 5,000-7,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 18
☛ internshala.com/i/bed7fa

బ్యాంకింగ్ వ్యవహారాలకు టెక్నాలజీ ఎంతో ముఖ్యం. నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా, ఎలాంటి సైబర్ దాడులూ జరగకుండా రక్షణగా నిలవడంలో సాంకేతికతే దివ్యాస్త్రం. బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు సాంకేతిక పరంగా సమర్థ మానవ వనరులను అందించడానికి.. ఆర్‌బీఐ 'ఇన్‌స్టిట్యూట్ ఫర్ డెవలప్‌మెంట్ అండ్ రిసెర్చ్ ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ'ను హైదరాబాద్‌లో నెలకొల్పింది. ఇక్కడ పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ బ్యాంకింగ్ టెక్నాలజీ కోర్సు అందిస్తున్నారు. ఇందులో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు.

బ్యాంకింగ్ టెక్నాలజీలో.. పీజీ డిప్లొమా

వ్యవహారాలన్నీ సులువుగా, సజావుగా, కచ్చితత్వం, పరిమిత వనరులతో పూర్తి కావడంలో డిజిటల్ టెక్నాలజీ దోహదపడుతోంది. బ్యాంకులు దీన్ని అందిపుచ్చుకునేందుకు 1996లో ఐడీఆర్‌బీటీని హైదరాబాద్‌లో మాసబ్ ట్యాంకు ఎన్ఎండీసీ సమీపంలో ఆర్‌బీఐ నెలకొల్పింది. ఈ సంస్థ భారతీయ బ్యాంకులు, ఆర్థిక విభాగాలకు అవసరమైన సాంకేతికతపై శిక్షణ అందించడంతోపాటు ఆ రంగాలకు అవసరమైన డిజిటల్ టెక్నాలజీపై పరిశోధనలూ నిర్వహిస్తోంది. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడం, బ్యాంకులకు నిర్వహణ ఖర్చులు తగ్గించడం, బ్యాంకులు, ఆర్థిక సంస్థలు లాభదాయకంగా మారడం దిశగా రూపొందించిందే బ్యాంకింగ్ టెక్నాలజీ పీజీ డిప్లొమా కోర్సు. దీన్ని 2016 నుంచి అందిస్తున్నారు. తాజా ప్రకటన ద్వారా ప్రవేశం పొందినవారికి జులై ఒకటి నుంచి తరగతులు ప్రారంభమవుతాయి. ఈ కోర్సులో చేరినవారు బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు అవసరమైన సాంకేతికాంశాలపై మేటి శిక్షణను సొంతం చేసుకోవచ్చు. కోర్సు చివరలో ప్రాంగణ నియామకాల ద్వారా ఉద్యోగాన్నీ అందుకోవచ్చు.

ఏడాది వ్యవధితో...
కోర్సును ఫుల్ టైం విధానంలో ఏడాది వ్యవధితో నడుపుతున్నారు. ఇందులో సాంకేతిక వినియోగం, సమన్వయం, నిర్వహణల గురించి తెలుపుతారు. మారుతోన్న సాంకేతికత బ్యాంకింగ్ రంగానికి ఎలా అనువర్తించాలో విద్యార్థులు నేర్చుకుంటారు. వీరికి ఆధునిక సాంకేతిక అంశాల్లో శిక్షణ అందించి టెక్నో నిపుణులుగా రూపొందిస్తారు. భారతీయ బ్యాంకింగ్, ఆర్థిక విభాగాలు సాంకేతికంగా ఉన్నత స్థాయిలో ఉండేలా అవసరమైన తర్ఫీదు అందిస్తారు. ఈ రంగాల్లో తాజా సాంకేతిక మార్పులను అనువర్తిస్తారు. నేర్చుకున్న టెక్నాలజీని పలు విధాలుగా ఉపయోగించి బ్యాంకింగ్, ఫైనాన్స్ రంగాల్లో ఉత్పాదకత పెరిగేలా చేయడంలో శిక్షణ అందిస్తారు. కోర్సులో ప్రాక్టికల్ లెర్నింగ్‌కు ప్రాధాన్యమిస్తారు. ప్రస్తుతం దేశీయ, విదేశీ బ్యాంకులు ఉపయోగిస్తున్న టెక్నాలజీపై సమగ్ర అవగాహన కల్పిస్తారు.

ఏం నేర్చుకుంటారు?
కోర్సు ఫీజు వసతితో కలిపి రూ.5 లక్షలు. పన్నులు అదనం. బ్యాంకులు రుణ సౌకర్యం కల్పిస్తున్నాయి. కోర్సు మొత్తం 4 టర్మ్‌ల్లో ఉంటుంది. ఇందులో లెక్చర్లు, సెమినార్లతోపాటు ఐటీ నిపుణులతో ఇంటరాక్టివ్ సెషన్లు ఉంటాయి. సీనియర్ బ్యాంకర్లతోపాటు సంస్థకు చెందిన రిసెర్చ్ సెంటర్లు ఇందులో భాగమవుతాయి. క్రిప్టోగ్రఫీ, డేటాబేస్ మేనేజ్‌మెంట్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, ఐవోటీ, బిగ్‌డేటా, అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, మొబైల్ బ్యాంకింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, పేమెంట్ సిస్టమ్.. మొదలైన అంశాల్లో విస్తృతంగా తర్ఫీదిస్తారు. చివరి టర్మ్ ప్రాజెక్ట్ వర్క్. ఫ్యాకల్టీ సభ్యుల పర్యవేక్షణలో బ్యాంకులు, ఆర్థిక సంస్థల్లో దీన్ని పూర్తిచేయాలి. ప్రతిభావంతులు ప్రాజెక్ట్ వర్క్ సమయంలో స్టైపెండ్‌నూ పొందవచ్చు. కోర్సులో విజయవంతమైనవారికి పీజీ డిప్లొమా ప్రదానం చేస్తారు.

కోర్సు ఆఖరులో ప్రాంగణ నియామకాలు చేపడతారు. వంద శాతం ప్లేస్‌మెంట్లు లభిస్తున్నాయి. హెచ్‌డీఎఫ్‌సీ, బంధన్, ఐడీబీఐ, కరూర్ వైశ్య, ఫెడరల్, కొటక్, సౌత్ ఇండియా, ఎన్‌పీసీఐ.. తదితర సంస్థలు వీరిని ఉద్యోగాల్లోకి తీసుకుంటున్నాయి.

అర్హత, ఎంపిక
సీట్లు: 40. వీటిలో 10 స్పాన్సర్డ్. వీటిని బ్యాంకులు, ఆర్థిక సంస్థలకు కేటాయించారు.
అర్హత: కనీసం 60 శాతం మార్కులతో బీటెక్ లేదా ఏదైనా సబ్జెక్టులో ఫస్ట్ క్లాస్‌తో పీజీ. అదీ 10+2+4 విధానంలో చదివుండాలి. గేట్, క్యాట్, జీమ్యాట్, జీఆర్ఈ, సీమ్యాట్, గ్జాట్, మ్యాట్, ఆత్మా... వీటిలో ఏదో ఒక స్కోరు తప్పనిసరి.
ఎంపిక: వచ్చిన దరఖాస్తులను స్కోరు ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేస్తారు. అనంతరం గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూల్లో చూపిన ప్రతిభతో కోర్సులోకి తీసుకుంటారు.
దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 30
వెబ్‌సైట్: www.idrbt.ac.in/pgdbt/

నోటీస్ బోర్డు

ఎస్ఎస్‌సీ- కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్

'కంబైన్డ్ హయ్యర్ సెకండరీ లెవల్ ఎగ్జామినేషన్-2024' (సీహెచ్ఎస్ఎల్) ప్రకటన వెలువడింది. వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, కార్యాలయాలు, మంత్రిత్వ శాఖలు, రాజ్యాంగ సంస్థలు, ట్రైబ్యునళ్లు మొదలైనవాటిలో లోయర్ డివిజనల్ క్లర్క్, జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి స్టాఫ్ సెలక్షన్ కమిషన్ దాదాపు ఏటా ఈ పరీక్షను నిర్వహిస్తోంది.

ఖాళీలు: 3,712.

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన కోర్సు ఉత్తీర్ణత. 01-08-2024 నాటికి ఇంటర్ ఉత్తీర్ణులయ్యే అభ్యర్థులూ దరఖాస్తు చేసుకోవచ్చు. కన్స్యూమర్ అఫైర్స్, ఫుడ్ అండ్ పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ మినిస్ట్రీ, కల్చర్ మినిస్ట్రీలో డేటా ఎంట్రీ పోస్టులకు మాత్రం ఇంటర్‌లో సైన్స్ గ్రూపుతో మ్యాథ్స్ ఒక సబ్జెక్టుగా చదవడం తప్పనిసరి.

వయసు: 01-08-2024 నాటికి 18-27 ఏళ్ల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు కేటగిరీ బట్టి 10-15 ఏళ్లు గరిష్ఠ వయసులో సడలింపులు వర్తిస్తాయి.

ఎంపిక: టైర్-1, టైర్-2 పరీక్షలు నిర్వహిస్తారు. ఈ రెండు దశల్లోని మార్కుల ఆధారంగా ఎంపికైన అభ్యర్థులకు దరఖాస్తు చేసుకున్న పోస్టును బట్టి మూడో దశలో కంప్యూటర్ టెస్ట్ లేదా టైపింగ్ టెస్ట్ నిర్వహిస్తారు. ఇందులో అర్హత సాధిస్తే సరిపోతుంది. ధ్రువపత్రాల పరిశీలన, వైద్య పరీక్షల అనంతరం ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు.

దరఖాస్తు ఫీజు: రూ.100. మహిళలు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు ఫీజు చెల్లించనవసరం లేదు.

తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, గుంటూరు, రాజమహేంద్రవరం, వరంగల్, కాకినాడ, కరీంనగర్, కర్నూలు, నెల్లూరు, విజయనగరం, చీరాల.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 07-05-2024.

ఆన్‌లైన్ దరఖాస్తు ఫీజు చెల్లింపు చివరి తేదీ: 08-05-2024.

దరఖాస్తు సవరణ తేదీలు: 10-05-2024 నుంచి 11-05-2024 వరకు.

టైర్-1(కంప్యూటర్ ఆధారిత పరీక్ష): జూన్-జులైలో.

టైర్-2 (కంప్యూటర్ ఆధారిత పరీక్ష): వివరాలు తర్వాత ప్రకటిస్తారు.

వెబ్‌సైట్: https:ssc.gov.in/

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలుఉన్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.
మా చిరునామా: చదువు, ఈనాడు కార్యాలయం, అనాజ్‌పూర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512 edc@eenadu.in

పిలుస్తోంది కేంద్ర కొలువు!

సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్ బ్రాంచీల్లో డిప్లొమా లేదా ఇంజినీరింగ్ చదివారా? అయితే మీకోసమే స్టాఫ్ సెలక్షన్ కమిషన్ ప్రకటన విడుదల చేసింది. దీని ద్వారా కేంద్రప్రభుత్వంలోని వివిధ శాఖల్లో 968 జూనియర్ ఇంజినీర్ ఉద్యోగాలు భర్తీ చేయనున్నారు. వీటితోపాటు మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్‌లో మరికొన్ని పోస్టులు చేర్చనున్నారు. డిప్లొమా, ఇంజినీరింగ్ పట్టభద్రులైన నిరుద్యోగ, చిరుద్యోగులకు ఇది మంచి అవకాశం.

ఈ పరీక్ష ద్వారా ఉద్యోగాల్లో నియమితులైనవారు దేశవ్యాప్తంగా ఉన్న కేంద్ర ప్రభుత్వ మంత్రిత్వ శాఖ/ విభాగాలు/ సంస్థల్లో గ్రూప్-బి (నాన్-గెజిటెడ్) నాన్ మినిస్టీరియల్ జూనియర్ ఇంజినీర్ పోస్టుల్లో విధులు నిర్వహిస్తారు. సెవెన్త్-పే ప్రకారం రూ.35,400 నుంచి రూ.1,12,400 స్కేలుతో మొదట దాదాపు రూ.50 వేల నుంచి రూ.55 వేల జీతం లభిస్తుంది.

జూనియర్ ఇంజినీర్‌గా నియమితులైతే బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ కేంద్ర ప్రజాపనుల శాఖ, కేంద్ర జలసంఘం, సైనిక ఇంజినీర్ సేవలు, జల వనరుల శాఖ జలశక్తి మంత్రిత్వ శాఖల్లోని బ్రహ్మపుత్ర బోర్డ్, జాతీయ సాంకేతిక పరిశోధన సంస్థల్లో, సంబంధిత విభాగంలో పనిచేసే అవకాశం లభిస్తుంది. జూనియర్ ఇంజినీర్‌గా చేరితే ఆ విభాగంలో ఉన్నత స్థాయికి చేరుకోవడానికి అవకాశాలు ఎక్కువ. డిపార్ట్‌మెంట్ పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సీనియర్ సెక్షన్ ఇంజినీర్ హోదాలకు పదోన్నతి పొందవచ్చు.

ఉద్యోగ బాధ్యతలు
పర్యవేక్షణ: ముందుగా చేయవలసిన ఉద్యోగ విధులకు సంబంధించిన విషయాలను పూర్తిగా పర్యవేక్షణ చేయాలి.
ప్రణాళిక: తర్వాత చిన్న చిన్న ప్రణాళికల తయారీ, మరమ్మతులు/ పునరుద్ధరణ పనులకు అంచనాలు చేయాలి. ఆ విభాగంలో ప్రధాన కార్యాచరణకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను రూపొందించాలి.
అకౌంట్స్: కాంట్రాక్టర్ల ద్వారా చేయించిన పని రసీదులు, ఖర్చులకు బాధ్యత వహించాలి. ఆ విభాగంలోని స్టాక్ నిర్వహణ వీరి పనే.
పథకాల అమలు: వివిధ ప్రభుత్వ పథకాలను అమలుచేయడంలో ముఖ్యపాత్ర వహించాలి. సంబంధిత పనులు సులభంగా జరిగే విధంగా చూసుకోవాలి.
ఉన్నతాధికారులకు సహాయపడటం: జూనియర్ ఇంజినీర్ విభాగానికి అధికారి. సంబంధిత బాధ్యతలన్నీ తానే చూసుకోవాలి. కానీ ముఖ్యమైన ప్రాజెక్టులను చేసేటప్పుడు పైఅధికారులకు ప్రతి రోజూ నివేదిక పంపించాలి.

దరఖాస్తు
- ఈ పరీక్ష రాయదలిచినవారు ముందుగా వన్‌టైమ్ రిజిస్ట్రేషన్ పద్ధతి ద్వారా వివరాలను కొత్త వెబ్‌సైట్ http://ssc.gov.in లో నమోదు చేయాలి. తర్వాత దరఖాస్తు పూరించాలి. పాత వెబ్‌సైట్‌లో నమోదు చేసిన వివరాలు ఈ కొత్త వెబ్‌సైట్‌లో ఉండవు.
- ఆన్‌లైన్ దరఖాస్తుతోపాటు పాస్‌పోర్ట్ ఫొటో, సంతకం అప్‌లోడ్ చేయాలి.
- పరీక్ష రుసుము రూ.100. దీన్ని యూపీఐ, నెట్ బ్యాంకింగ్, క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్.. వీటిలో ఏదో ఒకదానిద్వారా చెల్లించాలి.
- మహిళా అభ్యర్థులు ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఎక్స్ సర్వీస్‌మెన్ క్యాటగిరీల వారికి పరీక్ష ఫీజు లేదు.

విద్యార్హతలు: డిప్లొమా (సివిల్/ మెకానికల్/ ఎలక్ట్రికల్), తత్సమాన డిగ్రీ ఉండాలి.

వయసు: పోస్టుకు అనుగుణంగా 18 నుంచి 32 సంవత్సరాల మధ్య వయసు ఉండాలి. వివిధ కేటగిరీల అభ్యర్థులకు వయసులో సడలింపు ఉంది.

ముఖ్యమైన తేదీలు
- **దరఖాస్తుకు చివరి తేదీ:** 18.04.2024 (రాత్రి 11.00 గంటల వరకు)
- **ఆన్‌లైన్ ద్వారా పరీక్ష రుసుము చెల్లింపునకు చివరి తేదీ:** 19.04.2024 (రాత్రి 11.00 గంటల వరకు)
- **ఆన్‌లైన్ పరీక్ష (పేపర్-1):** 04.06.24 నుంచి 06.06.24
- **ఆన్‌లైన్ పరీక్ష (పేపర్-2):** తర్వాత ప్రకటిస్తారు.
- **పరీక్ష కేంద్రాలు (తెలంగాణ, ఆంధ్రప్రదేశ్):** హైదరాబాద్, కరీంనగర్, వరంగల్, చీరాల, గుంటూరు, కాకినాడ, కర్నూలు, నెల్లూరు, రాజమహేంద్రవరం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, విజయనగరం.

పరీక్ష విధానం
ఈ పరీక్ష రెండు అంచెల విధానంలో (పేపర్-1, పేపర్-2) విడివిడిగా జరుగుతుంది. ఒక్కో పేపర్ వ్యవధి 2 గంటలు.

పేపర్లు	సబ్జెక్టు	ప్రశ్నలు	మార్కులు
పేపర్-1 ఆబ్జెక్టివ్ టైప్	1. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్	50	50
	2. జనరల్ అవేర్‌నెస్	50	50
	3. పార్ట్-ఎ: జనరల్ ఇంజినీరింగ్ (సివిల్ అండ్ స్ట్రక్చరల్) లేదా పార్ట్-బి: జనరల్ ఇంజినీరింగ్ (ఎలక్ట్రికల్) లేదా పార్ట్-సి: జనరల్ ఇంజినీరింగ్ (మెకానికల్)	100	100
పేపర్-2 ఆబ్జెక్టివ్ టైప్	పార్ట్-ఎ: జనరల్ ఇంజినీరింగ్ (సివిల్ అండ్ స్ట్రక్చరల్) లేదా పార్ట్-బి: జనరల్ ఇంజినీరింగ్ (ఎలక్ట్రికల్) లేదా పార్ట్-సి: జనరల్ ఇంజినీరింగ్ (మెకానికల్)	100	100

- పేపర్-1లో మెరుగైన మార్కులు సాధించిన అభ్యర్థులను పేపర్-2 రాయడానికి అనుమతిస్తారు.
- పేపర్-1 లో సాధించిన మార్కులు తుది ఫలితాల్లో కూడా ఉపయోగపడతాయి.
- పేపర్-2 పరీక్షకు స్లయిడ్ రూల్, కాలిక్యులేటర్, లాగరిథమ్ టేబుల్స్, స్టీమ్ టేబుల్స్ అనుమతిస్తారు. వీటిని అభ్యర్థులు సొంతంగా తీసుకెళ్లాలి. వీటిని పేపర్-1లో అనుమతించరు.

పేపర్-1
- ఇది మూడు భాగాలు. 200 ప్రశ్నలకు 200 మార్కులు. కానీ సమయం 120 నిమిషాలు. పరీక్ష రాసేటప్పుడు సమయపాలన అత్యంత కీలకమైనదని అర్థం చేసుకోవాలి.
- ప్రణాళికాబద్ధంగా కాన్సెప్టులపరంగా సరైన సాధనతో సన్నద్ధం కావాలి.
- ప్రశ్నలు సులభంగా, డిప్లొమా స్థాయిలో ఉంటాయి. థియరీ ఆధారిత ప్రశ్నలెక్కువ. అన్ని సబ్జెక్టుల ప్రిపరేషన్‌కు తగినంత సమయం కేటాయించాలి. సరైన సమాధానాలు రాయడంతోపాటు ఎంత త్వరగా సమాధానాలు గుర్తించామనేదీ ముఖ్యం. సమాధానాలు త్వరగా రాయాలంటే విస్తృతమైన ప్రిపరేషన్ అవసరం.
- పరీక్షలో అభ్యర్థులు సూటిగా సమాధానం రాయగలిగిన ప్రశ్నలను మొదట ఎంచుకుని, తక్కువ సమయంలో పూర్తిచేయాలి. మిగిలిన వ్యవధిని ఎక్కువ సమయం పట్టే సంఖ్యాపరమైన, సూత్రాధారిత ప్రశ్నలకు కేటాయించవచ్చు.

1. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్: దీంట్లో ముఖ్యంగా వెర్బల్, నాన్‌వెర్బల్ విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. ప్రాబ్లమ్ సాల్వింగ్, డెసిషన్ మేకింగ్, అరిథ్‌మెటిక్, రీజనింగ్, క్లాసిఫికేషన్, నంబర్ సిరీస్, అనాలిసిస్‌లో ప్రశ్నలు వస్తాయి. డిప్లొమా, ఇంజినీరింగ్ చదివిన అభ్యర్థులకు ఈ అంశాలు చదివిన పాఠ్యాంశాల్లో లేనప్పటికీ ఎంతో కొంత అవగాహన ఉంటుంది. కాబట్టి సరైన పద్ధతిలో సాధన చేస్తే మంచి మార్కులకు అవకాశం ఉంటుంది.

2. జనరల్ అవేర్‌నెస్: ఈ విభాగంలో అభ్యర్థి పరిసరాల్లో జరిగే సాధారణ విషయాల అవగాహనను, సమాజంపై అది చూపే ప్రభావాన్ని పరీక్షించేలా ప్రశ్నలు ఉంటాయి. సాధారణంగా ఇలాంటి అంశాలపై డిప్లొమా, ఇంజినీరింగ్ అభ్యర్థులకు అవగాహన తక్కువగా ఉంటుంది. నిత్యం వార్తాపత్రికల అంశాలు, ప్రామాణిక పాఠ్యపుస్తకాలు సమగ్రంగా అధ్యయనం చేస్తే పరీక్ష సులువవుతుంది. ఉదా: చంద్రయాన్-3 వంటివి.

3. జనరల్ ఇంజినీరింగ్: ఇందులో సంబంధిత ఇంజినీరింగ్ విభాగంపై ప్రశ్నలు అడుగుతారు.

సివిల్ ఇంజినీరింగ్: అభ్యర్థులు పూర్వ ప్రశ్నపత్రాల ద్వారా సరైన అవగాహన పొంది సన్నద్ధత మొదలుపెట్టడం మంచిది. గత ఏడాది ప్రశ్నపత్రాలను పరిశీలిస్తే బిల్డింగ్ మెటీరియల్స్, సాయిల్ మెకానిక్స్ అండ్ ఫౌండేషన్, సర్వేయింగ్, స్ట్రెంత్ ఆఫ్ మెటీరియల్స్ సబ్జెక్టుల నుంచి ఎక్కువ ప్రశ్నలు అడగడం గమనించవచ్చు. ఇలాంటి ముఖ్యమైన సబ్జెక్టులను ముందుగా అభ్యసించడం, మాదిరి ప్రశ్నలను సాధన చేయడం ఎంతో అవసరం.

మెకానికల్ ఇంజినీరింగ్: గత సంవత్సరాల ప్రశ్నపత్రాలను విశ్లేషిస్తే.. ఫ్లూయిడ్ మెకానిక్స్ అండ్ హైడ్రాలిక్ మెషిన్స్, థర్మల్ ఇంజినీరింగ్, ప్రొడక్షన్ ఇంజినీరింగ్ సబ్జెక్టుల్లో అధిక ప్రశ్నలు రావడాన్ని గమనించవచ్చు.

ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్: పూర్వ ప్రశ్నపత్రాలను విశ్లేషిస్తే ఎలక్ట్రికల్ మెషిన్స్, ఎలక్ట్రికల్ సర్క్యూట్స్, పవర్ సిస్టమ్స్ సబ్జెక్టులకు అధిక ప్రాధాన్యమిచ్చారు.

పేపర్-2:
- పేపర్-2లో 100 బహుళైచ్ఛిక ప్రశ్నలకు 300 మార్కులు కేటాయించారు. అంటే ప్రతి ప్రశ్నకూ 3 మార్కులు.
- పేపర్-2 పరీక్షలో ప్రతి తప్పు సమాధానానికీ 3 మార్కులకు ఒక మార్కు చొప్పున రుణాత్మక మార్కులు. కాబట్టి పేపర్-2లో సమాధానాలు గుర్తించేటప్పుడు చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి.

ఇలా సన్నద్ధం కండి!
- ఈ పరీక్షలో విజయం సాధించాలంటే మొదట సిలబస్ క్షుణ్ణంగా పరిశీలించాలి. పరీక్ష విధానం, పరీక్ష స్థాయిని పూర్తిగా అవగతం చేసుకోవాలి. ఇలా చేస్తే ఏ అంశాలు చదవాలో.. ఏ అంశాలపై ఎక్కువ శ్రద్ధ పెట్టాలో అర్థమవుతుంది.
- ప్రశ్నపత్రాలు డిప్లొమా సిలబస్ స్థాయిలో ఉంటాయి. కానీ డిప్లొమాతో పాటు డిగ్రీ విద్యార్థులు కూడా ఈ పరీక్షకు పోటీ పడతారు కాబట్టి డిప్లొమా విద్యార్థులు సన్నద్ధతకు కొంత ఎక్కువ శ్రమపడాలి.
- ఇప్పటినుంచి రోజుకు 8 నుంచి 10 గంటల సమయం ప్రిపరేషన్‌కు కేటాయించాలి.
- ఉత్తమ ప్రామాణిక పుస్తకాలు, అధ్యయన సామగ్రి (స్టడీ మెటీరియల్)ని ఎంచుకోవడం ప్రధానం.
- పరీక్షకు సన్నద్ధమయ్యే క్రమంలో ప్రతి ఛాప్టర్, ప్రతి సబ్జెక్టుకు సంబంధించి ముఖ్య అంశాలను చిన్న చిన్న పట్టికల ద్వారా సంక్షిప్తంగా తయారు చేసుకోవాలి.
- పునశ్చరణ అనేది సన్నద్ధతలో అత్యంత కీలకం. చదివిన ప్రతి అంశాన్నీ రివైజ్ చేసుకోవాలి.
- సన్నద్ధత క్రమంలో, సన్నద్ధత పూర్తయ్యాక వీలైనన్ని మాక్ టెస్టులు రాయడం ముఖ్యం. ఒక్కో పరీక్ష రాశాక.. చేసిన తప్పులను గుర్తించి తర్వాత నమూనా పరీక్షల్లో వాటిని సవరించుకోవడం తప్పనిసరి.

– ప్రొ. వై.వి.గోపాలకృష్ణమూర్తి
సీఎండీ, ఏస్ ఇంజినీరింగ్ అకాడమీ